# చెప్పు విసిరిన కేసుపై నిరసన

ప్రజాపక్షం/మిర్యాలగూడ: రంగారెడ్డి కోర్టులో ముద్దాయి జడ్జిపై చెప్పు విసిరిన కేసులో నిరస నగా తెలంగాణ అడ్వకేట్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారంమిర్యాలగూడ న్యాయవాదులు నిరసన తెలిపి విధులు బహిష్కరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల న్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్య క్షుడు జి.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి. ఇబ్రహీం, కార్యదర్శి వేలాద్రి, పవన్‌కుమార్, లింగంపల్లి శ్రీనివాస్, వేణుగోపాల్, పరమేష్, శ్రీనివాస్‌రెడ్డి, పెంటారెడ్డి, రాజ్‌కుమార్, మస్తాన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 15 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6


## జాతర పేరుతో గుట్టు చప్పుడు కాకుండా

# అక్రమ వసూళ్లు?

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:**
**శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర పేరుతో గుట్టుచప్పుడు కాకుండా ఖాకీలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలాగే ప్రజాప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర వ్యాపార సంస్థల నుండి అక్రమ వసూళ్లు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ విషయం ముందే పసిగట్టిన జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఎవ్వరు కూడా జాతర పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడవద్దని హెచ్చరించినట్లు సమాచారం. అయినా చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పలువురు ఖాకీలు వసూళ్లు పర్వం కొనసాగుతుందని తెలిసింది.**



సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఐడి పార్టీలో పని చేసి నాలుగేళ్ల క్రితం చివ్వెంల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన ఓ కానిస్టేబుల్ కొంత మంది హోంగా ర్డులను తన వెంట వేసుకొని గత పది రోజులుగా జాతర పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చివ్వెంల మండలం 65వ నెంబర్ జాతీయ రహదారితో పాటు సూర్యాపే టఖమ్మం ప్రధాన రహదారికి విస్తరించి ఉంది. శ్రీ లింగమంతులస్వామి పెద్దగట్టు జాతర సూర్యాపేట మూన్సిపాలిటి పరిధి అయిన రెవెన్యూ మొత్తం చివ్వెంల మండల పరిధే. దీంతో జాతర నిర్వహణ బాధ్యత ప్రధానంగా వారిపైనే ఉంది. దీనిని ఆసరగా చేసుకొని రెండేళ్ళకు ఒకమారు జరిగే ఈ జాతరకు గత కొన్నేళ్లుగా తమకు ఖర్చులు ఉన్నాయంటూ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్, ఇతర వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు అక్ర మంగా వసూళ్లు చేయడం ఆనవాయితీగా వస్తుంది. జాతర విధులు నిర్వహించే పోలీసులకు ప్రభుత్వం భోజనం, వసతితో పాటు అన్ని సౌకర్యాలు కల్పి స్తుంది. అయినా కొంత మంది పోలీసులు అక్రమ వసూళ్లు చేయడం మాత్రం ఆపలేదు. గతంలో పని చేసిన ఉన్నతాధికారులు వీరిని ప్రోత్సహించారు.

**ఎస్‌పి ముందే హెచ్చరించినా ఆగని చివ్వెంల ఖాకీలు**

జాతర పేరుతో అక్రమ వసూళ్లను ముందే పసికట్టిన జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ గతంలాగా అక్రమ వసూళ్లు చేయవద్దంటూ పోలీసులను ముందే హెచ్చ రించినట్లు సమాచారం. అయినా కొంత మంది పోలీ సులు గత అక్రమ వసూళ్ల అనుభవంతో గుట్టు చప్పుడు కాకుండా ఆ ఆనవాయితీని కొనసాగిస్తున్నా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో ఏళ్ళ తరబడి పని చేస్తున్న పోలీ సులు అక్రమ ఆదాయాన్ని వదులుకునేందుకు ఇష్టం లేక జాతీయరహదారి వెంట ఉన్న వ్యాపార సంస్థలు, రియాల్టర్స్,మాజీప్రజాప్రతినిధులు, రాజకీయ నాయ కులవద్దకు వెళ్లి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. జాతర నిర్వహణ బాధ్యత ప్రధానంగా తమ పోలీసు లపైనే ఉందని బందోబస్తుకు వేలాది మంది పోలీ సులు వస్తున్నారని వారికి భోజనాలు, బస ఏర్పాటు చేయాల్సిన బాధ్యతమాచివ్వెంలపోలీసులపైనే ఉం దని కుంటి సాకులు చెప్పు వసూళ్ళకు పాల్పడుతు న్నారు. వ్యాపారసంస్థల నిర్వాహకులు, రాజకీయ నా యకులు తమ వద్దకు పోలీసులు డబ్బులకు రావ డంతో కాదనలేక తమకు తోచింది ఇచ్చి పంపుతు న్నారు. ఇలా వసూళ్లు చేస్తున్న డబ్బు కింది స్థాయి లోనే పంపకాలు జరుగుతాయా...లేక పై అధికారు లకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయా అనేది ప్రశ్నార్థకం. జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## బాలికల హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. బాలికలతో ముఖాముఖి మాట్లాడి వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్య, భోజన వస తి గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్న పలు సమ స్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వసతి గృహంలో డ్రైనేజీ సమస్య ఉందని, బాలికలు దుస్తులు ఉతుక్కునేందుకు సరైన వసతి లేదని అన్నారు. అలాగే రెండు అదనపు తరగతి గదులు అవసరమున్నాయని, గ్రంథాలయం మంజూరు చేయాలని కోరారు. వెంటనే కలెక్టర్ స్పందించి డ్రైనేజీతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని తన వెంట ఉన్న మున్సి పల్ కమీషనర్‌ను ఆదేశించారు. అదనపు తరగతి గదులు, గ్రంథాలయ ఏర్పాటును వచ్చే 3 నెలల్లో చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట ఆర్‌డిఓ వై అశోక్‌రెడ్డి, గృహ నిర్మాణ పిడి రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు అయేషా ఎంపిక




ప్రజాపక్షం/ హాలియా: ఈనెల 15 నుంచి 18 వరకు హర్యానాలో జరిగే జాతీయ మహిళా సీనియర్ కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టుకు ఆడేందుకు అయేషా ఎంపిక కావడం పట్ల రాష్ట్ర కబడ్డీ అసోసియే షన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు హర్యానాలో జరిగే 71వ జాతీయ స్థాయి మ హిళా కబడ్డీ పోటీలకు తెల ంగాణ రాష్ట్ర జట్టుకు అయే షా ప్రాతినిధ్యం వహించినట్లు కోచ్ అన్వర్ ఖాన్ తెలిపారు. 71వ జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో పాల్గొనే జట్లకు గుజరాత్ లోని గాంధీ నగర్ లో సాయి అకాడమీలో నిర్వ హించే శిక్షణకు ఖేలో ఇండియా భారత మహిళా సీనియర్ కబడ్డీ జట్టు శిక్షణ శిబిరానికి ఎంపిక కావడం పై రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయేషా ఎంపిక పట్ల పలువురు నాయకులు, క్రీడాకారులు అభినంద నలు తెలిపారు.

# వందకు వంద శాతం ఓటు వినియోగించుకోండి




ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : రేపటి పౌరులను తీర్చిదిద్ది సమాజానికి దిక్సూచిగా ఉన్న ఉపాధ్యా యులు అధ్యాపకులు, పట్టభద్రులకు జరిగే ఎన్నిక లలో వందకు వంద శాతం ఓటు హక్కు వినియోగిం చుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో చరిత్ర సృష్టించా లని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్ల గొండలోని బిఆర్‌అంబేద్కర్ ఓపెన్ యూనివ ర్సిటీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకు న్నవారు, మేధావులు ఎంత పని ఉన్నా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని సాధారణ ఓటర్లకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. అభ్యర్థులు ఎవరూ నచ్చాని పక్షంలో నోటాకు ఓటు వేయాలని, ఓటు ను ఎట్టి పరిస్థితుల్లో వృధా చేయవద్దని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమి షనర్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కి ఓటర్ చైతన్యం పై కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు కృత జ్ఞతలు తెలిపారు. టీచర్స్ నియోజకవర్గం ఎన్నికలపై ఓటర్ల తో చర్చావేదిక నిర్వహిస్తామని, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఓటర్లకు సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామ న్నారు. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు మరియు పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తున్నా మని తెలిపారు.మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తౌటికల సుధారాణి, ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినే టర్ డాక్టర్‌అంతటి శ్రీనివాస్, మాధగోని భిక్షపతి గౌడ్, సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు తాళ్ళ నిరంజన్, రేఖ్యానాయక్, కట్ట శ్రీనివాస్, మెట్టు మధు, శ్రీకాంత్, మహేష్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొన్‌రెడ్డి ఈదయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రానికి చెందిన కొన్‌రెడ్డి ఈదయ్య మృతి బాధాకరం అని టిపిసిసి పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ సిరాజ్‌ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డిలు అన్నారు. గతంలో ఎంపిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిటిసిగా పోటీ చేసిన ఈదయ్య అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈదయ్య పార్థివ దేహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి జగన్, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్యానాయక్, కొడిదాల వెంకటయ్య, సిరందాసు రవి, వస్కుల శ్రీను, నజీర్ మౌలానా, బూడిద మల్లేష్, పెద్దిశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పాలసీ సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ప్రతినిత్యం ప్రాణంతో చెలగాటమాడే గౌడ వృత్తి ఎంతో ప్రమాదకరమైనది పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పాలసీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు చందర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు, ప్రధాన కార్యదర్శి బొడిగ వెంకన్న, డైరెక్టర్లు చెరుకు కృష్ణమూర్తి, బత్తిని నరసయ్య, రంగ స్వామి, నాగరాజు, గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులకు పరామర్శ

**ప్రజాపక్షం/రామన్నపేట:** రామన్నపేట పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి తండ్రి నంద్యాల కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా శుక్రవారం ముత్తిరెడ్డిగూడెంలో జరిగిన కృష్ణారెడ్డి దశదినకర్మకు కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, బొక్క పురుషోత్తంరెడ్డి, నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్‌లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## న్యాయమూర్తిపై దాడి పట్ల నిరసన



**ప్రజాపక్షం/రామన్నపేట:** రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తూ శుక్రవారం రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎంఎ.మాజీద్, గాలి లింగయ్య, సత్తయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, సుక్క శ్రవణ్‌కుమార్, బర్ల దేవిడ్, పాల్వంచ జగతయ్య, సంగిశెట్టి బాలరాజ్, శ్రీశైలం, దినేష్‌కుమార్, నోముల స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ హాజరై డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజా ప్రతినిధులు, యువకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుబావుడని పేర్కొన్నారు. అంబేద్కర్ చేసిన నిరంతరం ప్రయత్నాల వల్లనే దేశంలో బడుగ, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని తెలిపారు. అంబేద్కర్ జీవితం ప్రతి పౌరుడికి స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన త్యాగాలను స్మరించి సమాజం కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బద్యానాయక్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, వేణుధర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి బుజ్జి, మాజీ ఎంపిపిలు సర్వయ్య, గోవింద్, బిక్కు, వెంకటయ్య, హరికృష్ణ, మాజీ సర్పంచ్‌లు అనంతగిరి, పాపానాయక్, మల్లారెడ్డి, సాదిక్, రాజు, సాయి, మల్లయ్య, మహాలక్ష్మ య్య, మున్నయ్య, శ్రీధర్, నరసింహా, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చక్ర స్నానం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ పట్టణ శివారులోని ఫణిగిరి గట్టుపై స్వయంభుగా వెలసిన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం పెరుమాళ్ళ చక్ర స్నాన ఘట్టం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని చక్ర పేరుమాళ్ళ ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంచేసి మేళతాళాలతో పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయానికి తీసుకువచ్చి ఆలయంలో అష్టదిక్పాలకులకు బలి ప్రసాదాన్ని అందించారు. గట్టు మీద ఉన్న ఆలయ కోనేరులో స్వామి వారు స్నానమాచరిస్తున్న సమయంలో భక్తుల హర్ష ద్వనాలు మార్మోగాయి. కళ్యాణోత్సవం సందర్భంగా గట్టుమీద కళా వేధికపై సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారు పాడిన పాటలు ప్రేక్షకులను మంత్ర మగ్ధులను చేశాయి. సీనియర్ కళాకారులు భద్రయ్య చారి,కంబాల శ్రీనివాస్, నాగేందర్, వెంకటరామయ్య, దామోదరా చార్యులు పాడిన కీర్తనలు, పద్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,యాగ్నికులు వేదాంతం మోహనకృష్ణమా చార్యులు,స్థానాచార్యులు,దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 47వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన 47వ వార్షికోత్సవ కరపత్రంను ఆవిష్కరించి మాట్లాడారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ కాశి మహేశ్వర గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంను ఈనెల 24వ నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజవయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానర్చకులు బాణాల లక్ష్మణాచార్యులు, దేవాలయ అధ్యక్షులు ఇనుగుర్తి వీరచారి, అనంతోజు సుభాష్ చంద్రబోష్, నాగార్జున, వేలాద్రి, వెంకటప్పయ్యచారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఎస్‌సి వర్గీకరణ అమలు చేయడాన్ని హర్షిస్తూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రం సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ్మల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ, దక్షిణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ కోసం పోరాటాలు చేయగా నేడు ఆ కల సాకారమైందన్నారు. ఎస్‌సి వర్గీకరణను అమలు చేసిన ఘతన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఆరుగురు న్యాయ మూర్తుల తీర్పు ఇవ్వగా దేశంలో మొదటగా సిఎం రేవంత్ రెడ్డి అమలు చేశారన్నారు. వర్గీకరణ అనంతరం మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు వచ్చాయని, ఏలో ఉన్న ఒక శాతం కలిపి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాదిగలు తెలంగాణ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కనుకు జానయ్య మాదిగ, దుబ్బ రమేష్ మాదిగ, బాణాల అబ్రహం మాదిగ, కందుకూరి నాగేశ్వర్ రావు మాదిగ, ఈదయ్య మాదిగ పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** నేడు మిర్యాలగూడలో నిర్వహించనున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ 286వ జయంతి వేడుకలకు బంజారాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంత్‌సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా సంఘం నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఎఫ్‌సిఐ హమాలీ, రైల్వే హమాలీ, వేర్ హౌసింగ్ హామీలను కలిసి ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ఎన్ఎస్పీ క్యాంప్ బంజారా భవన్ వరకు ర్యాలి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నందనిరవి తేజ, చిట్టిబాబునాయక్, నాగునాయక్, సిద్ధునాయక్, మాలోతు దశరద్‌నాయక్, సీతారాంనాయక్, లింగానాయక్, మక్లానాయక్, జవహర్‌నాయక్, బాలునాయక్, బిచ్యానాయక్, భాగ్యనాయక్, శ్రీనునాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని గిరిజన సమైఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ 286వ జయంతి వేడుకలను శనివారం ఎంపీడీవో కార్యాలయం నుంచి బంజారా భవన్ వరకు ర్యాలి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో గిరిజనులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఆదర్శప్రాయుడు దామోదర సంజీవయ్య

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, డాక్టర్ జాడిరాజు, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కులమతాలకు అతీతంగా హైద్రాబాద్ చుట్టుపక్కల 6లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత సంజీవయ్యదేనన్నారు. సొంత గూడు కూడా నిర్మించుకోకుండా పేదలకు నిస్వార్థంగా సేవ చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముండ్లగిరి కాంతయ్య, పెరుమాళ్ల ధనమ్మ, శోభా, దైద భిక్షం, జంగా లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ అష్టలక్ష్మీ మందిరం వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమ ఆవరణలో శ్రీఅష్టలక్ష్మీ మందిర వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, నరేందర్‌లు తెలిపారు. తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకాలు అనంతరం శ్రీలక్ష్మీ నారాయణ కల్యాణ ఉత్సవం, ఒడి బియ్యం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణి చేస్తామన్నార. పట్టణ పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అప్టికల్స్ స్టోర్ ప్రారంభం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడలో మొట్ట మొదటి సారిగా సిటి మల్టీ బ్రాండ్ అప్టికల్స్ స్టోర్‌ను శుక్రవారం కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంత ప్రజలకు రేబాన్, క్రిజాల్, ఓటు,ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్లజోళ్ల బ్రాండ్‌లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్‌నగర్ రోడ్డులోని కెకె ప్లాజాలో షేక్ కరీం, ఖాసీం బ్రదర్స్‌ల ఆధ్వర్యంలో తక్కువ ధరలతో నూతనంగా షాపు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, వీరారెడ్డి, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని వెంకటాపురం ఇరగదిండ్ల సుధాకర్ అకాల మరణానికి సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆరుట్ల ఉదయ్ రెడ్డి రూ.2 వేలతో పాటు 25 కేజీల బియ్యం,కర్రే కరుణాకర్ గౌడ్ రూ.2 వేలు, గుంటి మహేష్ రూ.2 వేలు, నారా నాగరాజు గౌడ్ వేయ్యి, వేముల దశరథ టెంట్ హౌస్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన- ఏడి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను, మండల విధ్యాధికారి కార్యాలయంను అసిస్టెంట్ డైరెక్టర్ యన్.ప్రశాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని, వంట ఏజెన్సీలకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి డిసెంబర్ 2024 వరకు బిల్లులు చెల్లించడం జరిగినదని త్వరలో అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన నూతన వంట పాత్రలు పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు రామ్ దయాకర్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా రాజరాజేశ్వరి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండల కేంద్రంలో గల శ్రీ భక్త ఆంజనేయ రాజరాజేశ్వరి దేవి కళ్యాణ మహోత్సవం భక్తుల కరతాల ధ్వనుల మధ్య డప్పు వాయిద్యాలతో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు నేరెళ్ల పెల్లి ఆంజనేయ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి దంపతులు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టొల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల జయం గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆకుల రవీందర్, కటికము నరసింహ, పిట్టల బాలరాజు, అనంతయ్య, కట్ట నరసింహ, గొలనుకొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరించిన కేసులో వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపల్ పట్టణానికి చెందిన చిట్టిప్రోలు మహేష్ అనే వ్యక్తిని చండూరుకు చెందిన అన్నెపర్తి శేఖర్ తండ్రి రామస్వామి అను వ్యక్తి డబ్బుల విషయంలో అకారణంగా గొడువ పడి కొట్టి భూతులు తిట్టి , బెదిరించిన విషయంలో బాధితుడు మహేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్నెపర్తి శేఖర్‌పై కేసు నమేదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్న తెలిపారు.

## ఛండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎంవీఆర్ ఫంక్షన్‌హాలలో రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఛండీయాగం కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

# జనజాతరలో దోపిడీ షురూ...!



### కొబ్బరికాయ ధర రూ.60
### వ్యాపారితో అధికారుల కుమ్మక్కు

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** జన జాతరలో దోపిడి షురూ అయింది. రెండేళ్ళకు ఒకమారు జరిగే శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. దీంతో వ్యాపారులు భక్తులను దోపుచుకునేందుకు తెరలేపారు. భగవంతునికి భక్తుడికి ఇష్టమైన కొబ్బరికాయ రూ. 60లకు అమ్ముతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కొబ్బరికాయ ధర సైజును బట్టి రిటెల్ ధర రూ. 20 నుండి 30లకు మించి లేదు. దేవాదాయశాఖ, ట్రస్టు బోర్డు సభ్యులు వ్యాపారితో కుమ్మకై ధరను అమాంతం రెండింతలు పెంచి అమ్ముతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు జరగనుంది. ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలి వచ్చి లింగన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. దాదావు 12 నుండి 15 లక్షల మంది భక్తులు హాజరు అవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ జాతరలో వ్యాపార హక్కులను పొందేందుకు దేవాదాయ, మున్సిపల్ శాఖ అధికారులు వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరికాయలకు సంబంధించిన వేలం దేవాదాయ శాఖ వారు నిర్వహించగా ఓ వ్యాపారి రూ. 26లక్షలకు 66, 666లకు హక్కును దక్కించుకున్నాడు. సదరు వ్యాపారి ఈనెల 2వ తేదీన జాతర ప్రారంభ సూచకంగా నిర్వహించే దిష్టిపూజ నుండి గట్టు ప్రాంగణంలో కొబ్బరికాయల అమ్మకాలను ప్రారంభించాడు. బహిరంగ మార్కెట్‌లో కొబ్బరికాయ ధర రూ.20 నుండి 30వరకు సైజును బట్టి వ్యాపారులు విక్రయిస్తున్నారు. కానీ గట్టు ప్రాంగణంలో రూ. 60లకు విక్రయిస్తున్న పరిస్థితి. ఈ లెక్కన ఒక కొబ్బరికాయ మీద రూ. 30 నుండి 40 వరకు అదనంగా భక్తుల నుండి వసూళ్లు చేస్తున్నాడు. కొబ్బరికాయల అమ్మకాల హక్కును పొందిన వ్యాపారులు దాదాపు గట్టు ప్రాంగణంలో 20రోజుల వరకు విక్రయాలు సాగిస్తారు. గతంలో కొబ్బరికాయల అమ్మకాల హక్కుల పొందిన వ్యాపారులు లెక్కల ప్రకారం 2లక్షలకు పైగా కొబ్బరికాయలు అమ్ముడుపోనున్నట్లు చెబుతున్నారు. సదరు వ్యాపారికి హోల్ సెల్‌గా కొబ్బరికాయ ఒక్కంటికి రూ. 15 నుండి 20లోపే తీసుక వచ్చి రూ. 60లకు అమ్మడం గమనార్హం.

**రూ. 25లక్షలకు పైగానే లాభం**

ఒక కొబ్బరికాయ మీద హక్కు పొందిన వ్యాపారికి రూ. 30 నుండి 40ల వరకు లాభం ఆర్జిస్తున్నాడు. ఈ లెక్కన చూస్తే రూ. 60 నుండి 80లక్షల వరకు మిగలనుంది. ఇందులో వేలం ధర రూ. 26,66,666లు పోగా... లేబర్ ఖర్చు, ఇతరాత్ర ఖర్చులు మరో 10లక్షలు పోయినా దాదాపు రూ. 25 నుండి 35లక్షల వరకు లాభం చేకూరనుంది.

**వ్యాపారితో అధికారుల కుమ్మక్కు**

కొబ్బరికాయల వ్యాపారితో దేవాదాయ శాఖ అధికారులతో పాటు దేవాలయ ట్రస్టుబోర్డు సభ్యులు కుమ్మకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సదరు వ్యాపారికి అంతా మేము చూసుకుంటాం... ఏలాంటి భయం లేదు. ధరలు రెట్టింపు చేసి కొబ్బరికాయల అమ్మకాలు జరపమంటూ అభయం ఇచ్చినట్లు తెలిసింది. కొబ్బరికాయల అమ్మకాల్లో వచ్చిన అక్రమ ఆదాయంలో తలా ఇంత పంచుకుందామంటూ ముందే ఒప్పందం చేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ దోపకానికి అడ్డుకట్ట వేసి భక్తుల జేబులకు చిల్లుపడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేందంలోని శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నాంపల్లి స్పోర్ట్స్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో చివరి రోజు బహుమతులు ప్రధాన ఉత్సవంలో గెలుపొందిన జట్టుల సభ్యులకు కప్పు మరియు ప్రైజ్ మనీ ఇస్తున్న అందజేశారు. నిర్వాహన కమిటీ సభ్యులునాంపల్లి రమేష్ నాంపల్లి సతీష్ గొల్లూరి వెంకటేష్, ఏద్కుల కోటేష్ కటికర్ల శంకర్ కాంశెట్టి సతీష్ నక్కనబోయిన శివ, నరందాసు గిరి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాయకులు పెద్దిరెడ్డి రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, నాంపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకన్న దేవాలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈ క్రీడల్లో గెలుపొందిన మొదటి బహుమతి మల్లేపల్లి రెండవ బహుమతిగనిపల్లి భీమనపల్లి మూడో బహుమతినాంపల్లి నాలుగో బహుమతికోదండపురం ఐదవ బహుమతిగర్నెకుంట ఆరో బహుమతి అంగడిపేట, ఏడవ బహుమతికుదబక్షపల్లి. బహుమతులు గెలుపొందారు.



## పెద్దగొల్ల క్రిష్ణయ్య యాదవ్ మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**ప్రజాపక్షం/మోతె:** సర్వారం గ్రామ మాజీ సర్పంచ్ మేకల గురువయ్య తండ్రి పెద్దగొల్ల మేకల క్రిష్ణయ్య మరణం బాధాకరమని కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన గ్రామంలోని మేకల గురువయ్య కుటుంబాన్ని పరామర్శించారు. క్రిష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిష్ణయ్య మృతి వారి కుటుంబానికే కాకుండా బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులం శీలం సైదులు, నాయకులు ఎలూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని సతీష్, మేకల శ్రీనివాస్ యాదవ్, కుదురుపాక రమేష్, వీరబోయిన యలమంచి పాల్గొన్నారు.

## పుల్వామా అమరులకు ఘన నివాళి

**ప్రజాపక్షం/చిట్యాల:** 2019 సంవత్సరం ఫిబ్రవరి 14న జరిగిన దాడిలో అమరులైన 40మంది అమర జవానుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్, గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం ప్రార్థనలు చేశారు. పాఠశాల ప్రార్థన సమయంలో వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో జరిగిన కార్యక్రమాలలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ , గ్రీన్‌గ్రోవ్ డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న సైనికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రతి విద్యార్థి దేశం పట్ల భక్తి, ప్రేమ, అంకితభావాన్ని కలిగి ఉండాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది పోల గోవర్ధన్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, పెద్ది పద్మ, షమీమున్నీసా బేగం, ఎస్ జ్యోతి, పి స్వాతి, ఆసియా, ఎం ధనలక్ష్మి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కె మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు మైక్ సెట్, ప్రింటర్ల పంపిణి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు హైదరాబాద్‌కు చెందిన దాస్ ఫౌండేషన్ వారు మైక్ సెట్లు, ప్రింటర్లను పంపిణీ చేశారు. మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, ఏపూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఏపూర్‌లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం ఫౌండేషన్ వారు మైక్‌సెట్లు, ప్రింటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎ వెంకట్‌రెడ్డి, వై నర్సిరెడ్డి, షేక్ ఖైజర్ సబిహా, జి అంజయ్య, దాస్ ఫౌండేషన్ సభ్యులు నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలుడిని సందర్శించుకున్న సివిల్ జడ్జి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి పున్న శ్రీదేవి శుక్రవారం సందర్శించారు. చిట్యాల పట్టణ వాస్తవ్యులైన శ్రీదేవి తన భర్త కేమ రామకిషన్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, భక్తులు, అర్చకులతో కలిసి జడ్జి దంపతులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛం అందించి ఆలయంలోకి స్వాగతం పలికారు. మంత్రోచ్ఛరణలతో వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

## రూ. 1,10,116 విరాళం అందజేత

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పాచిల్ల గ్రామంలోని కట్ట మైసమ్మ ఆలయ విశ్రాంతి గది నిర్మాణం కొరకు పాచిల్ల గ్రామానికి చెందిన అత్తి ఉషా నరేష్‌వర్మ శుక్రవారం రూ. 1,10,116లను విరాళంగా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్దికి తన వంతుగా సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు అత్తి వెంకటయ్య, పందుల వెంకటయ్య, భాస్కర్, సత్తయ్య, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ప్రజాపక్షం/మునుగోడు: మండల పరిధిలోని చొల్లేడు గ్రామం పంచాయితీ పరిధిలోని చీకటిమామిడి రోడ్డులో శుక్రవారం అదే గ్రామానికి చెందిన రైతు వంగూరి అంజయ్య ఎద్దు మేతమేసుకుంటూ విద్యుత్ నియంతిక వద్ద మేత మేస్తుండడంతో ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ సంభవించడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను కిందికి నిర్మించడంతో విద్యుత్ షాక్ గురై తన కడేద్దు మృతిచెందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు ఎద్దు విలువ సుమారు రు.70వేలు ఉంటుందని తెలిపారు.

## స్నేహపూర్వక పోటీతత్వం ఉండాలి



ప్రజాపక్షం/దేవరకొండ: లక్ష్య సాధనకు యువత క్రమ శిక్షణతో స్నేహ పూర్వక పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన్ యువ తేజం సబ్ డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత, పోలీస్ శాఖ పరస్పర సహకారంతో గ్రామాల్లో ప్రశాంతత నెలకొనే విధంగా యువతకు గ్రామీణ క్రీడలయినటువంటి కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి సమాజంలో గౌరవానికి దోహదపడుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు లక్ష్యాలను అధిగమిస్తారని మౌనిక సూచించారు. విజేతలకు నగదు, మెమెంటో అందజేశారు. మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, తహశీల్దార్‌సంతోష్‌కిరణ్,ఎంపిడివోడానియల్, ఎంఈవో మాతృనాయక్, సిఐలు సురేష్, నర్సింహులు, ధనుంజయ్, ఎస్ఐలురాజు, యాదయ్య, సతీష్, నర్సింహులు, రామ్మూర్తి, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమర జవాన్ల త్యాగం అపూర్వం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: దేశ రక్షణలో అమర జవాన్ల త్యాగం మరువలేనిదని సూర్యాపేట పట్టణ ఎస్ఐ వాస ప్రవీణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పల్వామాఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్ల సంస్మరణార్థం కొవ్వొత్తుల ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2019 ఫిబ్రవరి 14న జమ్ముకాశ్మీర్‌లోని పల్వామా ప్రాంతంలో సిఆర్‌పిఎస్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని అన్నారు. ఈ దాడిలో 40మంది జవాన్లు అమరులయ్యారని చెప్పారు. వీరమరణం పొందిన జవాన్ల సేవలు ప్రజలు ఎప్పటికి మరువలేరన్నారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి నివాళులర్పించారు. సిపిఐఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ నాయక్, ఉపాధ్యక్షులు జెపి యాదయ్య, ప్రధాన కార్యదర్శి పి చంద్రయ్య, మాజీ సైనికులు సిహెచ్ జయరాజ్, షేక్ అబ్దుల్ ఖాదర్, ఎ నాగయ్య, ఎఎస్ఐ వి ముత్తయ్య, కె వీరయ్య, వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులు వెంపటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండుకురాని పట్నం బస్సులు!



ప్రజాపక్షం/నందికొండ: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ పరిస్థితి ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా ఉంది. ప్రతి రోజు నాగార్జునసాగర్ అందాలను తిలకించడానికి, ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీనడానికి నిత్యం పర్యాటకులు వస్తూ ఉంటారు. సెలవు రోజుల్లో అయితే ఇక ఈ తాకిడి ఏ విధంగా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో మాచర్ల, ఒంగోలు, వినుకొండ ఇంకా కొన్ని ఆంధ్రా డిపోల కు చెందిన ఆర్టీసీ బస్సులు నిత్యం బస్టాండుకు వస్తూ ఉండేవి . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువా త ఆ బస్సులు స్థానికంగా స్టేజి ఉన్నా కూడా బస్టాండ్ వైపుకు రాకపోవడంతో, అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుంది. కేవలం నల్గొండ డిపోకు చెందిన మాచర్ల కు వెళ్లే ఆర్టీసీ బస్సులు మాత్రమే బస్టాండుకు రావడం, హైదరాబాద్ కు వెళ్లే బస్సులు తెలంగాణ అధికారులు పరిమిత సంఖ్యలో నడుపుతుండటం, అవి కూడా బస్టాండుకు రాక ప్రయాణికులకు ఇబ్బందిగా మారి గత్యంతరం లేక ఆటోలను, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దింతో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం, ప్రమాదం అని తెలిసినా చేసేది లేక రెట్టింపు ఛార్జీలు చెల్లించి మరీ ప్రైవేటు వాహనాలలో రాకపోకలు సాగిస్తున్నామని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఇక హైదరాబాదు నుంచి సాగరకు వచ్చే ప్రయాణికుల భాద వర్ణనాతీతం ప్రయాణికులను దింపేందుకు బస్సులు బస్టాండు కు రాక జనాసంచారం లేని జాతీయ రహదారి పైనే దించి వేయడంతో అటు ఆటోలు, మరే ఇతర రవాణా సౌకర్యం లేక చీకట్లో లగేజీతో ఇల్లు చేరుకునేందుకు మహిళలు, వృద్ధులు, పిల్లల అవస్థలు మాత్రం అంతా ఇంతా కాదు. సాగర్ నుంచి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులు గతంలో కేవలం ఆంధ్రా బస్సుల పైనే ఆధార పడవలసి వచ్చేది అయితే ప్రయాణికులు తెలంగాణ బస్సులు వస్తున్నాయని తెలిసి ఊపిరి పీల్చుకోవటంతో అవికూడా రాత్రి సమయంలో బస్టాండ్ కురాక హైవే మార్గము గుండా వెళ్లిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఈ బాధలన్నీ తొలగిపోవాలంటేతక్షణమే నాగార్జునసాగర్‌లో డిపోను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని స్థానికులు, పర్యాటకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రతీ ఆంధ్రా, తెలంగాణ డిపో బస్సులు బస్టాండుకు వచ్చిపోయేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టరేట్ ఎదుట దళితుల ధర్నా



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో 70 సంవత్సరాల క్రితం దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలుపై తమకు హక్కులు ఉన్నాయని ఆ భూములు దానం చేసిన హరిసుర కేశవరావు మనుమడు రాధాకృష్ణ కోర్టు ద్వారా స్టే తీసుకరావడాన్ని నిరసిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం దళితులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత విజయ్ బాబు మాదిగలు మాట్లాడుతూ ఫత్తేపురం గ్రామంలోని సర్వే నెంబర్ 258, 249లలో ఆ గ్రామానికి చెందిన నాటి దొర హరిసుర కేశవరావు 70 సంవత్సరాల క్రితం దళితులు, బలహీనవర్గాల వారికి తనకు సేవ చేసినందుకు 27 ఎకరాల్లో ఇండ్ల స్థలాలు,వ్యవసాయ సాగు భూములు దానంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూముల్లో దళితులు నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు ఇండ్లు మంజూరు చేయగా ఆస్థలాల్లో కట్టుకొని జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ స్థలాల్లో ఇండ్లతో పాటు గుడి, బడి నిర్మించారని, సిసిరోడ్లు, మురుగు కాల్వలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయితీకి కూడా ఇంటి పన్నులు చెల్లిస్తున్నారని కానీ నేడు ఆయన కుటుంబంలో మూడవ తరానికి చెందిన ఒకరైన రాధాకృష్ణ అనే వ్యక్తి ఆ భూములు తమవని, ధరణి పోర్టల్‌లో ఉన్నాయని కోర్టుకు వెళ్లి స్టే తీసుకరావడం దుర్మార్గపు చర్య అన్నారు. దీనిని అడ్డం పెట్టుకొని పేదలకు నిలువనీడ లేకుండా చూడాలని కుట్రలు సాగిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ దళితులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు యడవెల్లి అరుణ్, నాయకులు మచ్చ గోపాల్, వీరబాబు, మహేష్, లక్ష్మణ్, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

## పొలాన్ని నాశనం చేసిన వారిపై చర్యలేవి?

ప్రజాపక్షం /నార్కట్‌పల్లి : కష్టపడి దుక్కి దున్ని సాగు చేసుకుంటున్న పంట పొలాన్ని మిట్ట మధ్యాహ్నం పంటను నాశనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓ దళితుని ఆవేదన. వివరాల్లోకి వెళ్ళితే నార్కట్ పల్లి మండలం ఏ పి లింగోటం గ్రామానికి చెందిన దళితుడు మేడి యాదయ్యకు ఎకరం ఆరు గుంటల వ్యవసాయ భూమి ఉండగా, వంశపారంపర్యంగా సాగు చేసుకుంటూ వరి పంటను వేశాడు. గురువారం మిట్ట మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో గుమ్మల బాయి గ్రామానికి చెందిన ధోనాల నాగార్జునరెడ్డి జెసిపిని తెచ్చి1.6 గుంటలలో ఉన్న వరి పంటను నాశనం చేశాడని, అతనిపై చట్టపరంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు కుల సంఘాలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి యావత అందరం కూడా సిద్ధంగా ఉండమని చెప్పి ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. పంట ను నాశనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్షించాలని, లేని యెడల గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రూపాలలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి తప్పుడు పత్రాలను సృష్టించి సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా న్యాయస్థానం ద్వారా పట్టా చేసుకున్న వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు న్యాయస్థానాన్ని కఠినంగా శిక్షించి మాదిగ కులానికి చెందిన మేడి యాదయ్య కి పట్టా తిరిగి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు అందుబాటులో యూరియా



ప్రజాపక్షం/మిర్యాలగూడ: రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల ఎన్‌డీసీఎంఎస్, కేకే ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌లలో, ఎన్‌డీసీఎంఎస్‌లో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. సోమ, మంగళవారాల్లో రెండు ర్యాక్స్ యూరియాతోపాటు ఈనెలలో మరో 10వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందన్నారు. వ్యవసాయాధికారుల సూచనలను పాటిస్తూ రైతులు యూరియా వాడుకోవాలని, అధికంగా వేసినట్లయితే చీడపీడలు, కాండంలో పురుగు అధికమై పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏవో ధీరావత్ సైదానాయక్, రైతులు శేఖర్‌రెడ్డి, హరిబాబు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలో నక్ష సర్వేకై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తెలిపారు. సర్వే ఆఫ్ ఆండియా ఏడి ఫరీదా, సర్వే జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులతో కలిసి హెలికాప్టర్ ద్వారా ట్రయల్ వేశామన్నారు. సర్వే ఆఫ్ ఇండియా, మున్సిపాలిటీ, రెవెన్యూ తదితర శాఖల సంయుక్తంగా చేపట్టిన నేషనల్ జియోస్పేషియల్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్ సర్వేకు రాష్ట్రంలోని మిర్యాలగూడతో కలిపి పది పట్టణాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయ్యాయన్నారు. సేకరించిన వివరాలను మున్సిపల్ కార్యాలయ భవనంపై ఏర్పాటు చేసిన డీజీపీఎస్ యంత్రం నిక్షిప్తం చేసుకుంటుందన్నారు. పట్టణ పరిధిలో పలు శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన 14 బృందాలు పట్టణ శివారు ప్రాంతాల నుంచి 255 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయించి సర్వే చేపడ్తాయన్నారు. కార్యక్రమంలో సోమయ్య, హరీష్, అంజయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరొకరికి కొత్త జీవితం

ప్రజాపక్షం/యాదాద్రి : రక్త దానం మరొకరికి ప్రాణ దానం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్త దాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎంతోమంది ఆర్గాన్స్ ఇచ్చుటకు సంబంధించిన సరైన అవగాహన లేకపోవడంపై చాలామంది మరణించారు. ఈ మధ్యకాలం చాలా మందిలో అవగాహన వచ్చి రక్తదానం చేయడానికి ఎంతోమంది ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా రక్త దానం చేసే వారు ఎన్ని సార్లు రక్త దానం చేశారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యులు డిసిహెచ్ఎస్ రాజారం, చిన్న నాయక్ ఒక మంచి దొరవతో వైద్యులు బిజిగా ఉన్నపటికీ రక్తదానం చేస్తున్నారని, ఈరోజు ప్రత్యేకంగా డాక్టర్లు డాక్టర్ల కుటుంబాలు, ఫారా మెడికల్ సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది రక్త దానం చేయడం మంచి కార్యక్రమని అన్నారు. డిసిహెచ్ఎస్ రాజారామ్ ఇది ఒక మంచి అవకాశంగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం, రూపురేఖలు మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్‌గా తన సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినటువంటి ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని కోరారు. ఆస్పత్రిలో బ్లడ్ షార్ట్ ఏజ్ ఉన్నందున త్వరలో పెద్ద ఎత్తున ఒక మెగా క్యాంప్ రక్తదానం శిబిరం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

# తాగునీటినందించండి మహాప్రభో..!

**- భగీరథ లీకులతో అవస్థలు**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**







**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజలపై పగబట్టిన వైరస్‌లు ఎప్పుడు ఏ రూపంలో దాడి చేస్తాయో తెలియని పరిస్థితి. ఏ వ్యాధి ఏ రూపంలో విజృంభిస్తుందో అర్థం కావడం లేదు. ప్రజలకు ఎటువంటి అపాయం జరగకుండా వ్యాధులు సోకకుండా చూసుకోవలసిన అధికారులే ఇక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చెప్పి..చెప్పి.. నోరు నొప్పి అన్నట్లు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, తమని కాపాడండి మహాప్రభో అంటూ వేడుకున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఏ రహదారి చూసిన భగీరథ పైప్ లైన్ల లీకులే.. ఆ లీకులను అధికారులు చూసుకుంటూ పోతారే తప్ప మరమ్మతులకు మాత్రం ఉపక్రమించడం లేదు. నల్లాలు వచ్చినప్పుడు లీకులగుండా బయటికి వచ్చిన నీరు అవి బంద్ అయ్యాక తిరిగి లీక్ అయిన రంధ్రాల గుండా పైపుల్లోకి చేరి తిరిగి పంపులు వచ్చినప్పుడు ఇంకిన మురుగు నీరే సరఫరా అవుతుంది. అయినా పట్టించుకునే నాథుడే లేడు. లీకుల వద్ద చేరిన నీటిలో పందులు, కుక్కలు తొర్లాడుతూ ప్రజలను అనారోగ్యాల పాలు చేస్తున్న అధికారులు మాత్రం ఆంటిముట్టనట్లే ఉంటున్నారు. అంటే ప్రజల ప్రాణాలు అంటే వారికి ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థం చేకుకోవచ్చు. ఇది పాల్వంచ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం. లీకుల ద్వారా కలుషిత నీటి సరఫరాతో అతిసార సోకే ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మున్సిపాలిటీ మిషన్ భగీరథ పైప్ లైన్‌ల పరిస్థితి. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసిన భగీరథ పైప్ లైన్లు లీకై నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడే లేడు. ప్రతి రోజు ఏదో ఒక సమయంలో అధికారులు ఆ లీకులను చూసుకుంటూ వెళ్తున్నారే తప్ప మరమ్మతులు మాత్రం చేయించడం లేదు. పంపులు వచ్చిన క్రమంలో పైపులైన్ల ద్వారా లీకైనా నీరు బయటికి వృధాగా పోవడంతో పాటు పంపులు బంద్ అయ్యాక తిరిగి మురుగు నీరు పైపులలోకి చేరి ఆ నీరే సరఫరా అవుతుంది. ఈ మురుగు నీటి వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్న ఆ..మాకెందుకులే అని అధికారులు అనుకుంటున్నారనెందుకు ఎక్కడ చూసిన పైప్ లైన్ల లీకులే నిదర్శంగా చెప్పవచ్చు. మురుగునీటి సరఫరా వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురికి నీటి సరఫరా వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. అసలే ఎండలు ముదురుతున్నాయని, ఇటువంటి పరిస్థితిల్లో లీకుల ద్వారా నీరు వృధాగా పోతుండడం వల్ల ఇండ్లలో నీటి అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. తాగేందుకు కూడా నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నల్లాల ద్వారా సరఫరా అవుతున్న మురుగునీటినే అవసరాలకు వాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ప్రజలు రోడ్ల ప్రవహిస్తున్న నీటి వల్ల విద్యార్థులు, పాదచారులు, వాహన చోదకులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు ప్రజలు. లీకుల వల్ల మున్సిపాలిటీ ప్రజలకు ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకముందే సంబంధింత అధికారులతో పాటు జిల్లా అధికారులు స్పందించాలని, మున్సిపాలిటీ వ్యాప్తంగా లీకులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## పాలేరు బస్ స్టేషన్‌ను విస్మరించిన ఆర్టిసి అధికారులు..!



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని పాలేరు ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారింది అని చెప్పడంలో బస్టాండ్ లో ఉన్న దుర్గంధం అపరిశుభ్రత చెబుతుంది. ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ప్రయాణికుల ఇబ్బందులు తీర్చడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన బస్ స్టేషన్ అబాసు పాలవుతుందని చెప్తున్నారు. ప్రయాణికులు ఎంతో కాలం నుండి మూత్రశాలలు నిర్మించి ఉన్నప్పటికీ వాటిని ఆర్టీసీ అధికారులు నిర్వహించకపోవడం వల్ల మహిళా ప్రయాణి

**ఆకతాయిలకు ధూమపాన కేంద్రంగా ఆర్టీసీ బస్టాండ్**

కులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. అంతేకాకుండా బస్సుల కోసము వేచి ఉండాల్సిన పరిస్థితిలో గ్రామంలోని కొందరు యువకులు ఆకతాయిలు బస్టాండ్ నే కేంద్రంగా చేసుకుని సిగరెట్లు బీడీలు తాగుతూ అపరిశుభ్రతను నెలకొల్పుతున్నారు. గంటల తరబడి అక్కడే వేచి ఉండడంతో కొందరు మహిళా ప్రయాణికులు బస్టాండ్కు రావడానికి జంకుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆర్టీసీ బస్టాండ్ బీడీ ముక్కల చెత్త కేంద్రంగా ఉన్నది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మహిళా ప్రయాణికులకు సౌకర్యవంతంగా పారిశుద్ధ పనులను చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

**ఖమ్మం ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ వివరణ**

పాలేరు ఆర్టీసీ బస్టాండ్ లో అపరిశుభ్రత మూత్రశాల నిర్వహణపై కూసుమంచి ప్రజాపక్షం విలేకరు అడిగిన విషయంపై వివరణ ఇస్తూ అతి త్వరలోనే బస్టాండ్ లో సందర్శించి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

## హ్యాట్రిక్ విజయం సాధించిన సాయిస్ఫూర్తి విద్యార్థులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని గంగారంలో గల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తా చాటి హ్యాట్రిక్ విజయంతో సౌత్ జోన్ పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11, 12న రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలు జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల రామంతపూర్ హైదరాబాద్ లో జరగాయని, ఈ పోటీల్లో పది జిల్లాల నుంచి విజయం సాధించిన జట్లు పోటీల్లో పాల్గొనగా సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గతంలో జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికై, గురువారం రాష్ట్రస్థాయి వాలీబాల్ ఫైనల్ లో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల కోదాడపై విజయం సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. తమ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి ఫైనల్ కు వెళ్లి రెండు సంవత్సరాలు ప్రథమ స్థానం, ఒకసారి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని తెలియజేశారు. అంతే కాకుండా తమ కళాశాల విద్యార్థులు వచ్చే నెలలో జరిగే సౌత్



జోన్ క్రీడా పోటీలకు తెలంగాణ వాలీబాల్ టీం జట్టు తరఫున తమ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేశిరెడ్డి రఘుపతి రెడ్డి, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల హెచ్ఓఎస్‌లు, డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## 20న జరిగే ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/పాల్వంచ :** పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇచ్చాకే బయటకు తరలించాలని డిమాండ్ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కరానికై ఈ నెల 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచ పట్టణ పరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర రావు, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.సీతారామయ్యలు మాట్లాడుతూ..సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజనులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వై.శ్రీను, రాజేష్, మల్లేష్, బుర్ర వెంకన్న, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవిపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మణుగూరు:** తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ది గాడ్ తెరిసా మహిళా మండలి సంస్థ ద్వారా మణుగూరు మండలం తోగూడెం, మినీ మేడారం జాతర నందు హెచ్ ఐవి మీద అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి వచ్చే మార్గాలు మరియు నివారణ మార్గాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి అవగాహన కల్పిస్తూ హెచ్ఐవి అనేది నాలుగు మార్గాల ద్వారా వస్తుందని, హెచ్ఐవి సోకిన వాళ్ళతో కండోమ్ లేకుండా సెక్స్ చేయటం వలన, హెచ్ఐవి తో ఉన్న వ్యక్తి వాడిన సూదులు వాడడం ద్వారా, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకి, హెచ్ఐవి వచ్చిన వాళ్ళ రక్తం ఎక్కించుకోవడం ద్వారా వస్తుందని వివరంగా తెలిపారు. అలాగే హెచ్ఐవి ఉన్న వాళ్ల మీద వివక్ష చూపించకూడదని, చూపుతే 2017 యాక్ట్ ప్రకారం చట్టరీత్యాలు తీసుకుంటారని చెప్పారు. అలాగే మీకు ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు సూచనలు తీసుకోవచ్చన్నారు. మీ వివరాలు కూడా చాలా గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎం రాణి, అవుట్రిచ్ వర్కర్ నాగభూషణం, సుజాత, ఉష, రజిని, జయలక్ష్మి, ప్రభావతి, కుమారి, నాగేంద్ర మేరీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తిపై దాడి పట్ల మణుగూరు న్యాయవాదుల తీవ్ర నిరసన



**ప్రజాపక్షం/మణుగూరు:** రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు మహిళా న్యాయమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం నిరసనకు దిగా రు. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమట్ల శ్రీనివాసరావు, చీర్రా సరస్వతి, దాసరి కవిత, అంకం సర్వేశ్వరరావు, కామసాని వీర మధుసూదన్, రుద్రా వెంకట్, కందిమల్ల నరసింహారావు, నిమ్మను కోటి సావిత్రి, కూర్మా విజయ రావు, జాడి చుక్క రావు, పోశం భాస్కరరావు, నాగార్జున రెడ్డి, రమేష్, మోహన్ సాయి, సునీత, సుస్మిత, సాంబ, బిక్కసాని శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థకు అండగా నిలవాల్సిన సమాజంలో, న్యాయమూర్తులపై ఇలాంటి దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, దోషులకు కఠిన శిక్ష విధించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.

## గొప్ప మనసు చాటుకున్న తహశీల్దార్





**ప్రజాపక్షం/మణుగూరు:** పెద్దిపెల్లి గ్రామానికి చెందిన పొడియం దేవా ఇటీవల తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోయింది. అతను హాస్పిటల్‌లో చేరినా, ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆపరేషన్ చేయించుకునే అవకాశం లేకుండా పోయింది. వైద్యులు అతని కాలి శస్త్రచికిత్స కోసం 90,000 ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల తహశీల్దార్ రాఘవరెడ్డి మానవతా ధృకృథంతో స్పందించి, స్వంత డబ్బులతో అతన్ని హైదరాబాద్‌కు పంపించి, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారు. తహశీల్దార్ చొరవతో దేవాకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించబడింది. ప్రస్తుతం అతని ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. తహశీల్దార్ రాఘవరెడ్డి మానవీయ స్పందన పట్ల గ్రామస్థులు, దేవా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి మంచి అధికారులే సమాజానికి అవసరం అని ప్రశంసించారు. పేదవాళ్ల కష్టాలను చూసి వెనుకంజ వేయకుండా, తన సొంత డబ్బులతో సహాయం చేసి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించడానికి ప్రయత్నించడం తహశీల్దార్ గొప్ప మనసు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత




**-కొత్త కొత్త విషయాలను నేర్చుకోవాలి**
**-నైపుణ్య శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి**
**-శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని ఐదు నియోజక వర్గాల గ్రామీణ మహిళ వ్యాపారవేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్నతరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై ఖమ్మంలోని శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధికమిస్తూ కొత్త కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావాని, వాటిని నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలన్నారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగులు వేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వినియోగదారుల ఆలోచన సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అన్న ఆలోచన నిరంతరం ఉండాలన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎఎల్ఈఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్‌పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకుని పైకి ఎదగాలన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వహించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకరాలు అందిస్తామన్నారు. అనంతర గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్‌డివో నూరుద్దీన్, ఏఎల్ఈఏపి విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐఓఎల్ ట్రైనర్ శివనారాయణ, సిహెచ్ రవీందర్, హైదరాబాద్ సెర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఆర్‌డివో సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/వైరా :** వైరా మండలం స్నానాల లక్ష్మీ పురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ఖమ్మం ఆర్‌డివో గరిడి నర్సింహారావు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతిపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష ఆయన ప్రత్యేకంగా వారిగా సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా ఆర్‌డివో గరీబ్ నరసరాలు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం గరిడి నర్సింహారావు మహా శివరాత్రి జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంపిడివో సరస్వతి, డిప్యూటి తహాశీల్దార్ సురేష్‌బాబు, ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజ్, ఈవో హరి చంద్రశేఖర్, ఎంపివో జ్యోత్స్నదేవి, పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి, ఎక్సైజ్ ఆర్‌టివో ఇరిగేషన్ వైద్య అధికారులు, స్థానిక నాయకులు దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి గణేష్, పొట్లపల్లి నాగేశ్వరరావు, మొగునూరి సత్యనారాయణ, గిరగాని శ్రీనివాసరావు, తలారి నర్సింహారావు, సంగెపు రామకృష్ణ, సుల్తాన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**-సారపాకలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సారపాక గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ అన్నారు. శుక్రవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సారపాకలోని రాజీవ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌లో 2025 సూపర్ బి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్యఅతిథి హాజరై, ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు. సమాజంలో ఇప్పుడు యువకుల సాంద్రత ఎక్కువగా వుందని, యువత చేడు మార్గాలలో ప్రయాణించకుండా ఉండటానికి ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. బూర్గంపాడు మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట సూపర్ బి 2025కు విశేష ఆదరణతో యువకులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అట్టహాసంగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌కు మొదటి బహుమతి ధరావత్ చందునాయక్, రెండవ బహుమతి పాకాల దుర్గాప్రసాద్ అందించారు. ఈకార్యక్రమాన్ని సారపాక సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సారపాక కమిటీ సభ్యులు గుగులోత్ రాంబాబు, నుణావత్ నరేష్, చంద్ర, శంకర్, రంజిత్, ఏసు, చందర్, రఘు, విక్రమ్, గ్రామ పెద్దలు బర్మావత్ కిషన్, రాంబాబులు నిర్వహించారు.

# రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దురాజ్‌పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్లగట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని, దాదాపు 1000 సంవత్సరాలకు పైగా జాతర నడుస్తున్నట్లు, నాటి కళ్యాణి చాళుక్యులు 11వ శతాబ్దంలో గిరిదుర్గంపైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామిగాను, చౌడమ్మను శక్తి రూపిణిగా భావించి ఉంద్రకొండపై రెండు గుడులను కట్టి జంతు బలితో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుందన్నారు. ఈ పండుగను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రకటించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, జాల శ్రీనుయాదవ్, జక్కుల బ్రహ్మయ్య, సత్తి చిట్టిబాబు, కేతబోయిన రాంబాబు, మేకల అశోక్, చిన్నపోయిన సత్యం, చిన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు, అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు, మంద నాగేశ్వరరావు, ,చింతల వెంకయ్య, ఎర్రగడ్డ రామచంద్రయ్య, మేకల మహేష్, లాల్ కృష్ణ, మలాది వెంకన్న, మల్లాది లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షబీమా యోజన చెక్కు అందజేత



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామానికి చెందిన పొన్నెకంటి నరసింహారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తల్లాడ బ్యాంక్‌లో సురక్ష బీమా యోజన లైఫ్ ఇన్స్యూరెన్స్‌కు చెల్లించుకున్నాడు. ప్రమాదవశాత్తు మరణించిన కుటంబ సభ్యునికి సురక్ష బీమా యోజన ద్వారా రూ.2లక్షలు చెక్కు మంజూరు కావడంతో ఆ చెక్కును శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ గోపగోని లింగస్వామి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న తల్లాడ మేనేజర్ ఫణికుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, అకౌంటెంట్ భీమరాజు, క్యాష్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, క్లర్క్ నాగరాజు, సురేష్, బోనాసి శ్రీనివాసరావు నల్లగట్ల నరేష్ పాల్గొన్నారు.

# అబ్దుల్ కలామ్ కళాశాలకు నాక్ బి++ గ్రేడ్




**ప్రజాపక్షం/సుజాతనగర్:** బెంగుళూరు లోని నాక్ కేంద్ర కార్యాలయం వారు గురువారం విడుదల చేసిన ఫలితాలలో మండలం లోని వేపలగడ్డ నందు అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ బి++ గ్రేడ్ గుర్తింపు సాధించిందని కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీ నారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం నాక్ బృందం కళాశాలను పర్యటించి కళాశాల నందు వసతులు నాణ్యత ప్రమాణాలు సాధించిన ప్రగతి, అధ్యాపకులు విద్యార్థులు సాధించిన ప్రగతి తదితర అంశాలను పరిశీలించి కళాశాలకు నాక్ బృందం నాలుగు పాయింట్లు గాను 2.92 సిజిపిఏ తో బి++ గ్రేడ్ 5 సంవత్సరాల కాలానికి చెల్లుబాటు అయ్యేలా గుర్తింపును ఇచ్చారన్నారు. కళాశాల నందు రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నాక్ గుర్తింపు వచ్చేందుకు కృషి చేసిన సిబ్బందిని, విద్యార్థినీ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్, నాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్పతి, చిరంజీవి, హెచ్‌ఓడీలు మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్ అయూబ్, అంబిక, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు లేక సిబ్బంది విలవిల




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండలంలో 1962 పశు సంచార వైద్య సేవలు అందిస్తున్నటువంటి సిబ్బందికి గత కొంత కాలంగా వేతనాలు లేక కుటుంబ జీవనాలు సాగించలేక విలవిలలాడుతున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 100 వాహనాలు పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున నడిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు కొన్ని వేల మూగజీవాల ప్రాణాలు కాపాడగలిగారు కానీ గత కొన్ని నెలలుగా సిబ్బందికి వేతనాలు లేక కుటుంబ పోషణ కూడా ఇబ్బంది మారింది. ఎందుకంటే 1962 సేవలకు గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుండి రావలసిన నిధులు విడుదల కాలేదంటున్న యాజమాన్యం. ప్రభుత్వం నుండి అందవలసిన నిధులు 15 నెలలుగా జాప్యం జరగడం వల్ల యాజమాన్యం జీతాలు సరైన సమయంలో ఇవ్వలేకపోతున్నారు. యాజమాన్యమే తమ సొంత ఖర్చులతో సిబ్బందికి జీతభత్యాలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు త్వరగా విధుల చేయాలని సిబ్బంది ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# మూడు ప్రభుత్వ కొలువులు.. ఒక డాక్టరేట్ సాధించిన యువకుడు



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామానికి చెందిన దావా వేణు ఉస్మానియా యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ ఫ్యూచర్ వోలటాలిటీ ఆన్ ఈక్విటి మార్కెట్ విత్ రిఫరెన్స్ టు ఎన్‌యస్ఇ ఇండియా ఎస్టడి అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి గౌరవ డాక్టరేట్ పట్టాను ఉస్మానియా యూనివర్సటి అధికారుల సమక్షంలో పట్టా తీసుకున్నట్లు దావా వేణు తెలిపారు. . ఈసందర్భంగా ఆయనకు పలువురు ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అధ్యాపక బృందం, మహాత్మాగాంధీ బాపులే కళాశాల ప్రిన్సిపాల్ బురాన్, అధ్యాపక బృందం, పలువురు గ్రామ ప్రజలు, మిత్రులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.